# క్రొత్త ప్రాంతాలకు సువార్త పయనం

## పిల్లలకు మొదటి మిషనెరీలను పరిచయం చేయండి.



క్రింద ఇవ్వబడిన అభ్యాస కార్యక్రమాలనుండి దేనినైనా లేక వేటినైనా ఎన్నుకొండి.

అంతియొకయ సంఘం మిషనెరీలను ఏవిధంగా పంపించిందో తెలిపే కథను ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా ఎవరైనా పెద్దవారు చెప్పాలి లేదా అపొస్తలుల కార్యములు 13:1–16 మరియు 32–52 నుండి చదివి వినిపించాలి. ఇతర ప్రదేశాలలో యేసును గూర్చిన సువార్తను ప్రకటించడానికి సంఘం పౌలు మరియు బర్నబాలను ఏ విధంగా పంపించిందో చెప్పండి.

తర్వాత ఈ ప్రశ్నలడగండి. ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది.

- పౌలు మరియు బర్నబాలను ప్రత్యేకించమని దేవుడు చెప్పినప్పుడు విశ్వాసులేం చేస్తున్నారు? *(2వ వచనం చూడండి.)*
- తమ సంఘం నుండి పౌలు, బర్నబాలను మిషనెరీ జట్టుగా పంపించే ముందు విశ్వాసులు ఏం చేశారు? *(3వ వచనం చూడండి.)*
- ప్రజలు యేసును తెలుసుకోకుండా అడ్డగించిన మాంత్రికున్ని దేవుడేవిధంగా నిరోధించాడు? *(11వ)*
- ప్రజలు తమ పాపాలకు క్షమాపణ ఏవిధంగా పొందగలరు? *(38)*
- ఏ గుంపుకు చెందిన వారు దేవుని సువార్తను తిరస్కరించారు? *(45–46)*
- పౌలు మరియు బర్నబాలను పట్టణం నుండి వెళ్ళగొట్టినప్పుడు వారేం చేశారు? *(51)*

కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధనను నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి, నాటిక ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేయండి.
- నాటికను సిద్ధపర్చడంలో పిల్లలతో మీ సమయాన్ని వెచ్చించండి.
- కథలోని చిన్న అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.
- పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- పౌలు, మరియు కథకుని పాత్రలను పెద్ద పిల్లలు ధరించాలి.
- చిన్న పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి.

**బర్నబా**
**రోమా అధికారి**
**మంత్రగాడు**
**క్రైస్తవులు**
**యూదులు**
**పరిసయ్యులు**

## నాటిక–మొదటి భాగం, అపొస్తలుల కా॥ 13:1–3

**కథకుడు :** 1–3 వచనాల నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "క్రైస్తవులు ఏమంటున్నారో వినండి" అనాలి.

**క్రైస్తవులు :** అందరం కలిసి ఉపవాసముండి దేవున్ని ప్రార్థించడం మంచిది.
మిషనెరీలను పంపమని పరిశుద్ధాత్ముడు చెప్తున్నాడు.
పౌలును బర్నబాను పంపమని దేవుడు చెప్తున్నాడు.

**బర్నబా :** "సరే! మేము క్రొత్త ప్రదేశాలకు సువార్తను తీసుకొని వెళ్తాం."

**క్రైస్తవులు :** "ఇక్కడ మోకరించండి"
"మేం మీ మీద చేతులుంచి మీ కొరకు ప్రార్థిస్తాం."
"అంటే మీరు ఎక్కడికి వెళ్ళాలని దేవుడు కోరుతున్నాడో అక్కడికి మిమ్మల్ని పంపుతున్నాం."

**పౌలు మరియు బర్నబా :** మోకరిస్తారు.

**క్రైస్తవులు :** పౌలు మరియు బర్నబాల తలల మీద చేతులుంచి ప్రార్థిస్తారు.

**పౌలు, బర్నబా :** ఒక పక్కకు వెళ్ళి నిలబడతారు.

## రెండవ భాగం, అ॥కా 13:4–12

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పాలి (4–12 వచనాలు) రోమా అధికారి ఏమంటున్నాడో వినండి. అనాలి.

**రోమా అధికారి :** వెళ్ళండి! వెళ్ళి పౌలును తీసుకొని రండి. నేను యేసును గూర్చి వినాలనుకొంటున్నాను.

**మాంత్రికుడు :** వద్దండీ! పౌలును తీసుకొని రావద్దు. మీరాయన తప్పుడు ప్రసంగాలు వినవద్దు.

**పౌలు :** ఓయి! నీవితన్ని మోసగించాలని చూస్తున్నావ్ దేవుడు నిన్ను గుడ్డి వానిగా చేస్తాడు.

**మాంత్రికుడు :** కళ్ళపై చేతులుంచుకొని "అయ్యో నాకేమీ కనబడడం లేదు నేను గుడ్డివాణ్ణయ్యాను. దయచేసి ఎవరైనా మీ చేతినందివ్వండి."

**రోమా :** "పౌలు ఈ మాంత్రికుని దేవుళ్ళకన్నానీ దేవుడు ఎంతో శక్తిగల వాడు. నీ దేవున్ని గురించి ఇంకా ఎక్కువగా తెలుసుకోవాలనుకుంటున్నాను."

## మూడవ భాగం, అ॥కా 13:13–16 మరియు 32–52

**కథకుడు :** 13–16 మరియు 32–52 వచనాల నుండి కథకుడు ముగించాలి.
తర్వాత "పౌలు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**పౌలు :** యేసును గూర్చిన శుభవార్త వినండి. దేవుడాయనను మృతులలో నుండి లేపాడు. ఆయన మీ పాపాలను క్షమిస్తాడు.

**యూదులు :** ఈ పిచ్చివాని మాటలు వినకండి.

**బర్నాబా :** మేం ముందుగా మీతోనే మాట్లాడాలి. కాని మీరు యేసును తిరస్కరించారు. కాబట్టి ఇప్పుడు మేము యూదులుకాని వారితో మాట్లాడుతున్నాం.

**అన్యులు :** దేవుడు మిమ్మల్ని మా దగ్గరకు పంపడం ఎంతో సంతోషం మాకు యేసును గూర్చి ఇంకా చెప్పండి. మేమాయనను నమ్ముతున్నాం.

**యూదులు :** మనమీ వ్యక్తిని మన పట్టణం నుండి వెళ్ళగొట్టాలి అంటూ పౌలును, బర్నబాలను నెట్టివేస్తారు.

**పౌలు మరియు బర్నబా :** తమ పాదాలకంటిన ధూళిని అక్కడే దులిపి వెళ్ళిపోతారు.

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెల్లించాలి. ప్రదర్శనను చూసిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపాలి.



పాదాల బొమ్మగీయండి. పిల్లలు దానిని చూస్తూ గీయడానికి ప్రయత్నించాలి. ఆ తర్వాత జరిగే ఆరాధనలో వారు పెద్దలకు ఆ పటాలను చూపి, యేసును గూర్చిన సువార్తను వినడానికి సిద్ధంగా ఉన్న ప్రజల వద్దకు మనలను దేవుడెలా పంపిస్తాడో ఈ పటాలు వివరిస్తాయని చెప్పాలి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు ఈ పనిలో సహాయపడాలి.

పౌలు, బర్నబాల కథనుండి ప్రశ్నలడగండి.

- సువార్త నందించడానికి క్రొత్త ప్రదేశాలకు వెళ్ళిన ఇతర వ్యక్తులెవరు? అవి పిల్లల నడగండి.
- పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి.
- ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే వారు పెద్దలను ఇదే ప్రశ్న అడగాలి.
- ఈ పాఠం మొదటిభాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడా వారు పెద్దవారి నడగవచ్చు.

**కంఠస్థం వాక్యం :** యెహోషువ 1:9

**కవిత : కీర్తన 29:1-4** వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున నలుగురు పిల్లలు అప్పజెప్పాలి.

దూర ప్రాంతాలకు సువార్తను తీసుకొనివెళ్తున్న వారిని గూర్చి పెద్ద పిల్లలు పాటలను, కవితలను లేదా చిన్న కథలను వ్రాయాలి. అప్పుడే కాకపోయినా, వారంలో ఎప్పుడైనా వారాపని చేయవచ్చు.

**ప్రార్థన:** "ప్రియమైన ప్రభువా, నిన్నెరుగని వారి వద్దకు నీవు పౌలు బర్నబావంటి వారిని పంపాలని కోరుతున్నావు. మమ్మల్ని వెళ్ళమని నీవు చెప్పినప్పుడు నీ స్వరాన్ని వినడానికి మాకు సహాయం చేయి. పౌలు బర్నబాల వలె నీసువార్తను ధైర్యంగా ప్రకటించడానికి మమ్మల్ని నీ ఆత్మతో నింపు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net